## అమరావతిలో వరద నిర్వహణ పనులకు సంబంధించిన రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్(RAP)

### కార్యనిర్వాహక సారాంశం

1. జూన్ 2014లో, భారత పార్లమెంటు ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం (2014) అనుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అనే రెండు కొత్త రాష్ట్రాలుగా విభజించారు. ఈ విభజన అనంతరం ఏర్పడిన నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించేందుకు ప్రభుత్వం ఏర్పాటవ్వగా..రాష్ట్రంలో కొత్త పరిపాలన కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు అమరావతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధానిగా నిర్ధారించింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు విజయవాడ, గుంటూరు ప్రాంతాల మధ్య కృష్ణా నది ఒడ్డున ఉన్న ప్రాంతాన్ని రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించింది.

2. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి చట్టం-2014 అమలులోకి రావడంతో రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(CRDA) ఏర్పాటైంది. ఈ సంస్థకు అమరావతి రాజధాని నగర నిర్మాణ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ప్రతిపాదిత రాజధాని నగరం 217.23 చ.కి.మీ విస్తీర్ణంలో నిర్మించేలా విస్తృత ప్రణాళికను CRDA రూపొందించింది. ఈ యొక్క రాజధాని ప్రాంతం మొత్తంగా గుంటూరు జిల్లాలోని తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని 24 రెవిన్యూ గ్రామాలను[1] కలిగి ఉంటుంది.

3. 2019 తర్వాత ఏర్పడిన ప్రభుత్వ విధానాలలో మార్పు కారణంగా రాజధాని నగర అభివృద్ధి ఆలస్యమైంది. 2024 జూన్‌లో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం, కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాజధాని నగరాన్ని అభివృద్ధి చేయడానికి వేగంగా చర్యలు ప్రారంభించింది.

4. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్(ACCDP)ను రూపొందించింది. ఈ ప్రాజెక్టు లక్ష్యం 2050 నాటికి 3.5 మిలియన్ల జనాభా నివసించేలా రాజధాని అమరావతి నగరాన్ని అత్యాధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేయడం. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి మొత్తం $6.3 బిలియన్లు వ్యయం అవుతుందని అంచనా వేయబడింది. ఇందులో ఫేజ్-1(2025-2029)లో

[1] అమరావతి నగర పరిధిలో 24 గ్రామాలు, ఒక మునిసిపాలిటీలోని కొంత భాగం, 4 చిన్నపల్లెలు కలిపి మొత్తం 29 నివాస ప్రాంతాలు ఉన్నాయి. ఈ డాక్యుమెంట్‌లో వీటిని "25 గ్రామాలు"గా సూచించబడటం జరుగుతుంది.

మొత్తం $3.64 బిలియన్ల పెట్టుబడితో ఐదేళ్ల పాటు అమలు చేయాలని ప్రణాళిక రూపొందించబడింది. దీనిని మొత్తం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమం కింద అమలు చేసేలా ప్రణాళిక సిద్ధం చేయబడింది. దీని కార్యాచరణ మూడు ప్రధాన భాగాలుగా విభజించబడింది: (i) అమరావతి ప్రభుత్వ సముదాయం అభివృద్ధి(అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్): ₹10,171 కోట్లు ($1.2 బిలియన్లు) పెట్టుబడితో రాష్ట్ర రాజధానిలో అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు, పరిపాలనా సేవలు ఏర్పాటు కోసం భవనాల నిర్మాణం (ii). నగరానికి మౌలిక సదుపాయాల నిర్మాణం: రాజధాని నగరంలో ప్రాథమిక సేవలు అందించేందుకు ₹8,845 కోట్లు($1.1 బిలియన్లు) పెట్టుబడితో పనులు చేపట్టడం (iii). ప్రాధాన్య ప్రాంతాల్లో శాశ్వత మౌలిక సదుపాయాల అభివృద్ధి: అమరావతి నగరంలో పౌరసదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ₹10,949 కోట్లు ($1.3 బిలియన్లు) పెట్టుబడితో మౌలిక సదుపాయాల అభివృద్ధి. ఏపీసిఆర్డీఏ ఈ ప్రాజెక్ట్ కొరకు అంతర్జాతీయ సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థల నుంచి సహాయాన్ని కోరింది.

5. ACCDP ప్రాజెక్టులో భాగంగా, ప్రోగ్రామ్ ఫర్ రిజల్ట్స్(P for R) కింద ప్రపంచ బ్యాంక్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్(రిజల్ట్స్-బేస్డ్ లెండింగ్- RBL ప్రోగ్రామ్ కింద) చెరొక JPY(జపనీస్ యెన్‌లు) 121,972,000,000 నిధుల సహాయాన్ని అమరావతి నిర్మాణం కోసం అందిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిధులతో కలసి ఈ ప్రాజెక్ట్ మొత్తం $1.785 బిలియన్ల పెట్టుబడితో అమలు చేయబడుతోంది. అదేవిధంగా భారత ప్రభుత్వం, ఇతర బహుపాక్షిక ఆర్థిక సంస్థల నుంచి మరిన్ని నిధులు పొందేందుకు చేస్తున్నటువంటి ప్రయత్నాలు తుదిదశకు చేరుకున్నాయి.

6. అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టు యొక్క దశ -1కు ప్రపంచ బ్యాంకు (WB), ఆసియా అభివృద్ధి బ్యాంకు (ADB) సహకారం అందిస్తున్నాయి. అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(AIUDP) కొరకు ప్రపంచ బ్యాంకు, అమరావతి ఇన్‌క్లూజివ్ అండ్ సస్టైనబుల్ క్యాపిటల్ సిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్(AISCCDP)లకు ఏడీబీ బ్యాంక్ సహకరిస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని మొత్తంగా ఏఐయూడీపీ అని పిలుస్తారు. AIUDP కింద దృష్టి సారించే ప్రధాన అంశాలు ఏమిటంటే..

(ఎ) బలోపేతం చేయబడిన పాలన మరియు ఫైనాన్సింగ్ ఫ్రేమ్‌వర్క్

(బి) సమగ్ర సామాజిక ఆర్థికవృద్ధి మరియు సమాజాభివృద్ధి

(సి) స్థితిస్థాపకతో కూడిన మౌలిక సదుపాయాలు మరియు సుస్థిర పౌరసేవలు అందించుట

## రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్

పునరావాస విధాన రూపకల్పన- రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF)ను[2] అమరావతి రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్టు(ACCDP) కింద చేపట్టిన అన్ని చర్యలకు వర్తించే విధంగా రూపొందించి, APCRDA అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించారు. ఇందులో పునరావాస ప్రణాళికల సిద్ధాంతాలు, లక్ష్యాలు, అమలు చేసే విధానం వివరించబడింది. రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ అనేది సమాజంపై ఏర్పడే ప్రతికూల ఆర్థిక, సామాజిక ప్రభావాలను తగ్గించే కార్యచరణను సూచిస్తుంది. అలాగే, ప్రజలతో సంప్రదింపులు, జనగణన, ఆర్థిక, సామాజిక సర్వేల నిర్వహణ, సంబంధిత ప్రణాళికల రూపకల్పన, అమలు కోసం అనుసరించాల్సిన ప్రక్రియను వివరిస్తుంది. రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ పూర్తి వివరాలను ఈ లింక్‌లో చూడవచ్చు: [https://crda.ap.gov.in/apcrdav2/views/home.aspx]

## వరద నిర్వహణ పనుల కోసం పునరావాస చర్యా ప్రణాళిక

8. ఈ పునరావాస కార్యాచరణ ప్రణాళిక)RAP) అనేది విపత్తు నివారణ చర్యల కోసం సమగ్రంగా రూపొందించబడింది .ఇది రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్)RPF) మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించబడింది .ఈ ప్రాజెక్ట్ కారణంగా ఏర్పడే ప్రభావాలను, అలాగే వాటి నివారణ చర్యలను సైతం ఈ ప్రణాళికలో పొందుపరిచారు .ఈ ప్రణాళికలో ఏడు ప్యాకేజీలున్నాయి .ఇందులో కొండవీటి వాగు, పాల వాగులను అభివృద్ధి చేయడం, మూడు జలాశయాల నిర్మాణం, వాగుల వద్ద గ్రీన్ బఫర్ ఏర్పాటు చేయడం, ఉండవల్లి వద్ద వరద నీటిని రెగ్యులేట్ చేసే పంపింగ్ స్టేషన్, నీటి శుద్ధి కేంద్రం, నీటి సరఫరా కేంద్రాలు నిర్మించడంవంటి కార్యకలాపాలు ఉన్నాయి .ఈ కార్యకలాపాల వలన రాజధాని ప్రాంతంలో వరద ముప్పు తగ్గుతుంది .అదే విధంగా భూగర్భ నీటి నిల్వలు పెరుగుతాయి .పర్యావరణ,

---

[2] బహుపాక్షిక సంస్థలు, భారత ప్రభుత్వ సహాయంతో నిధులు అందించబడే ప్రాజెక్ట్ కార్యకలాపాలు, భూముల అవసరాలు, అదేవిధంగా అనివార్యంగా సంభవించే పునరావాస ప్రభావాలు మొత్తం ప్రాజెక్ట్ కోసం తయారు చేయబడిన రీసెటిల్‌మెంట్ పాలసీ ఫ్రేమ్‌వర్క్(RPF)లో ప్రకటించబడ్డాయి.

జీవావరణ వ్యవస్థలు మెరుగుపడతాయి .దీంతోపాటు అమరావతి ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి జరుగుతుంది.

## వరద నివారణ పనుల కోసం అమలు చేసిన భూసేకరణ విధానాలు

9. వరద నివారణ పనుల కోసం అవసరమైన భూమిని వివిధ విధానాలలో సమీకరించారు. ఇందులో ప్రధానంగా మూడు విధానాలు ఉన్నాయి: (i) ల్యాండ్ పూలింగ్ విధానం: ఈ విధానంలో భూ యజమానులు తమ భూమిని రాజధాని నిర్మాణం కొరకు అప్పగించిన అనంతరం రాజధాని ప్రాంతంలో అభివృద్ధి చేయబడిన ప్రాంతంలో రిటర్నబుల్ ప్లాట్లను అందుకుంటారు. ఈ విధానంలో భూములను రాజధాని కోసం అందజేసిన వారికి జీవనోపాధి కోసం వివిధ మార్గాలలో సహాయం అందించబడుతుంది. అంటే వార్షిక కౌలు చెల్లింపు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ తదితర అంశాలు ఉంటాయి. (ii) నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీ[3], ఇది కేవలం గ్రామాల పరిధిలోని భూములు, ఆస్తులపై వర్తిస్తుంది, ఇందులో ప్రభుత్వం, భూ యజమానులకు భవిష్యత్తులో చెల్లించబడే పరిహారం ప్యాకేజీని సరిపోల్చి APCRDA చట్టం 2014 సెక్షన్ 124 ప్రకారం నిర్ణయిస్తారు.(iii)LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) చట్టం 2013, దీనిలో భూమిని తీసుకున్నందుకుగాను దానికి సంబంధించిన పరిహారం(బదిలీ విలువ, జీవనోపాధికి అందించే సహకారం) అందించబడుతుంది.

## వరద నిర్వహణ పనుల కోసం భూసేకరణ అవసరముల వివరాలు మరియు రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్ (RAP) వివరాలు

10. వరద నివారణ పనుల కోసం మొత్తం 1995.244 ఎకరాల భూమి అవసరం కాగా ఇందులో 100.67 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ పథకం(ఏపీ రాజధాని నగరం ల్యాండ్ పూలింగ్ పథకం– రూపకల్పన, అమలు నియమాలు, 2015 ప్రకారం) ద్వారా 342 మంది రైతుల నుంచి సేకరించేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీ(NSP), 2017 ద్వారా 165 మంది నుంచి 12.09 ఎకరాల భూమిని సేకరించాలని సమాయత్తమయ్యారు. ఈ వివరాల ప్రకారం రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్(RAP)లో ప్రోగ్రామ్ ప్రభావిత వ్యక్తులుగా(PAPs) 507 మంది చేర్చబడ్డారు.

---

[3] G.O.Ms.No.153, తేదీ: 19-04-2017

11. వరద నిర్వహణ పనులకై సేకరించాల్సిన మిగతా భూమి ఇప్పటికే CRDA అధికారులు అందుబాటులో ఉన్న వివిధ పద్ధతుల ద్వారా సేకరించారు. ఈ మేరకు 1673.851 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ విధానంలో 4771 మంది రైతుల నుంచి, 10 మంది రైతుల నుంచి 5.1422 ఎకరాలు LARR(ల్యాండ్ అక్విజెషన్, రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్) చట్టం, 2013 ప్రకారం సేకరించారు. అదే విధంగా 203.488 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఈ పనుల నిమిత్తం సేకరించారు.

12. రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్ (RAP) ప్రణాళిక వరద నిర్వహణ పనులకు సంబంధించిన మిగిలిన భూ అవసరముల వివరాలు, ఈ పనుల కారణంగా ప్రభావితమైన భూ యజమానుల (PAPs) వివరాలను సమగ్రంగా తెలియజేస్తుంది. సంబంధిత వివరాలను క్రింద పట్టికలో వివరించడం జరిగింది.

| **భూ సమీకరణ స్వభావం** | **ప్రభావిత వ్యక్తులు(PAPs) సంఖ్య** | **అవసరమైన భూమి (ఎకరాలలో)** |
|---|---|---|
| పూలింగ్ ద్వారా సమీకరించాల్సిన భూమి[4] | 342 | 100.67 |
| నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్స్[5] | 165 | 12.09 |
| మొత్తం | 507 | 112.76 |

**పట్టిక 1: వరద నిర్వహణ పనుల నిమిత్తం సమీకరించాల్సిన భూమి**

## భూమిలేని కుటుంబాలు

13. జూలై 15, 2018లోపు పింఛన్ కోసం నమోదు చేసుకున్న భూమిలేని కుటుంబాలను ఈ ప్రాజెక్ట్‌లో ప్రాజెక్ట్ ప్రభావిత వ్యక్తులు(PAPs)గా సిఆర్డిఏ పరిగణించింది. ఈ ప్రాజెక్ట్ అమలులో భాగంగా జీవనోపాధి పునరుద్ధరణ చర్యల కోసం పింఛన్, ఇతర జీవనోపాధి సంబంధిత ప్రయోజనాల లబ్ధిని అందించే కార్యక్రమాలు మానిటర్ చేయబడుతున్నాయి. ఈ కార్యక్రమాలు కొనసాగుతూనే

[4] పేర్కొనబడిన రైతులందరూ పట్టాదారు భూయజమానులే, ఈ జాబితాలో అసైనీదారులు లేరు.

[5] నెగోషియేటెడ్ సెటిల్‌మెంట్ పాలసీ(NSP) అనేది, వంట గది సహా వారు నివసించే గృహాలను తొలగించాల్సిన నిర్వాసితుల(Displaced PAPs) గురించి, అలాగే ఖాళీ స్థలం, నివాసానికి సంబంధించని నిర్మాణాలను కోల్పోయిన వ్యక్తుల గురించి వివరిస్తుంది.

ఉంటాయి. దీనికి అదనంగా 2018 నుండి చేపట్టిన చర్యలు, ప్రాజెక్ట్ ప్రభావిత వ్యక్తుల(PAPs)లో భూమిలేని వారి కోసం జీవనోపాధి పునరుద్ధరణ చర్యలను వివరించే పునరావాస కార్యాచరణ ప్రణాళిక(RAP) ప్రచురణ చేయబడుతోంది.

**రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్ (RAP)**

14. ప్రస్తుత పునరావాస కార్యాచరణ ప్రణాళిక(RAP) 507 ప్రభావిత కుటుంబాలకు (PAPs) సంబంధించిన ప్రభావాలకు అనుగుణంగా రూపొందించబడింది. వీరి భూమి/కట్టడాలను వరద నిర్వహణ పనులకు LPS/LARR/NSP కింద సేకరించబడుతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రపంచ బ్యాంకు-ఆసియా అభివృద్ధి బ్యాంక్ ద్వారా ఏఐయూడీపీ(AIUDP)కింద నిధులు పొందుతోంది. ఈ RAPలో ఈ కుటుంబాల యొక్క సామాజిక ఆర్థిక పరిస్థితి వివరాలు సేకరించబడ్డాయి. అయితే, రాజధాని ప్రాంతంలోని కుటుంబాల కోసం ఒక ప్రత్యేక సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించబడుతుంది. ఇది 2015లో చేసిన సర్వేకు కొనసాగింపుగా ఉంటుంది, తద్వారా వారి ఆర్థిక స్థితిని నిరంతరం అంచనా వేసేందుకు వీలు కలుగుతుంది.

15. ఇందులో సిఆర్డిఏ/రాష్ట్ర ప్రభుత్వంలోని అధికారుల భాద్యతలు, సంస్థాగతంగా పునరావాస ప్రణాళిక అమలు ఏర్పాట్లు పొందుపరిచారు. అలాగే, ప్రతి ప్రభావిత కుటుంబానికి అందుబాటులో ఉండే అర్జీల పరిష్కార విధానం(GRM), పౌరుల సలహా కమిటీ(సిటిజన్ అడ్వైజరీ కమిటీ), ప్రాజెక్టు అమలు సమయంలో జరగబోయే సంప్రదింపుల విధానం, జీవనోపాధికి అందించే సహకారం, బలహీన వర్గాలకు అందించే సాయం, పరిహారం చెల్లింపుల ధృవీకరణ విధానం, పునరావాసం & పునర్వ్యవస్థీకరణ(R&R) సహాయం, బడ్జెట్, టైమ్‌టేబుల్, మానిటరింగ్ వ్యవస్థలతో పాటు మూల్యాంకన ఏర్పాట్ల వివరాలు ఉన్నాయి.

16. వరద నిర్వహణ పనులకు సంబంధించిన పునరావాస కార్యాచరణ ప్రణాళిక(RAP) బడ్జెట్

రూ.110.02 కోట్లుగా అంచనా వేయబడింది. ఇందులో పరిహారం, వార్షిక కౌలు(యాన్యుటీ) మొదలైనవి ఉన్నాయి. అంతేకాకుండా, వీరిలో అర్హత కలిగిన వారికి రిటర్నబుల్ ప్లాట్లను కూడా ఇవ్వడం జరుగుతుంది.